# 81వ పుష్పము

81. ఓం శ్రీ సాయి - ఫలప్రదాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

భగవంతునికి ఫలదాత అని పేరు. పుణ్య కర్మలు చేసుకుంటే మంచి జన్మనిస్తాడు. పాప కర్మలు చేసుకుంటే నీచ జన్మ యిస్తాడు. ఆయన సర్వసాక్షి మాత్రమే. కర్మమునకు తగిన ఫలము నిచ్చుట భగవంతునిదే కాని మనదికాదు. అందుచేత ఆయన ఫలప్రదుడు. కాని జ్ఞానాగ్నిలో కర్మము ప్రేల్చిన వానికి కర్మఫల ముండదు. అవసరము లేదు. అటు వంటి వారికి జన్మలేదు. పూజా మందిరములోనే కాదు, ఎచ్చటనైనా ప్రభువును ప్రార్థిస్తే, పూజిస్తే పూజాఫలము అను గ్రహించటానికి సిద్ధంగా యుంటాడు స్వామి. విష్ణు సహస్ర నామములను పారాయణము చేయు వారికి అనంత ఫల ములు భగవంతుడు యిచ్చును. ఇచ్చట క్రోడీకరింప బడు చున్నవి. బ్రాహ్మణునికి వేదాంతార్థము, క్షత్రియునికి విజయ ము, వైశ్యునికి ధనము, శూద్రునికి సుఖము వస్తుంది. ధర్మము గోరువానికి ధర్మము, ధనము గోరువానికి ధనము, కోరికలు గోరు వానికి కోరికలు, సంతతి కోరువానికి సంతతి సఫలమౌతుంది. కీర్తి కోరు వానికి కీర్తి వచ్చును. సాటి వారిలో మేటి యగును. భయముండదు. బల పరాక్రమములు ఎప్పడూ వుంటాయి. రోగ పీడితునికి రోగాలు పోతాయి, బంధితునకు బంధాలు పోతాయి. కష్టాలన్నియు తొలగుతాయి. సకల పాపముల నుండి విడివడి పరి శుద్ధుడై నిత్యుడగు పరబ్రహ్మ మగుచున్నాడు. భక్తులకు ఎన్నడు కీడు కలుగదు. జన్మము, ముసలితనము, మృత్యువు, రోగముల నుండి భయము పోతుంది. మనస్సుఖము, ఓర్పు, కలిమి, సంతోషము, కీర్తి మొదలగు సుగుణాలు వుంటాయి. కోపము, ద్వేషము, లోభము (పేరాశ), చెడుగతి యుండవు. అట్టి స్వామి ఫలప్రదాతకు నమస్కారం.

2) కవీశ్వరుడైన వాణీస్వరూపుడు - మనస్సు

ప॥ మాను దిద్దగలరు మరి వంపు లేకుండ
దిద్దగలరు రాయి తిన్నగాను
మనసు దిద్దగలరా? మరి వంపులేకుండ
చక్కనైన మాట సాయి మాట ॥

మం॥ కామః సంకల్పో విచికిత్సా శ్రద్ధాశ్రద్ధా ధృతి
రధృతిః హ్రీః ధీః భీరిత్యే తత్ సర్వం మన ఏవహి ॥ (శృతి బృ.ఉ.)

దివ్య అద్వైత దర్శనము (Cont.) : ఐతరేయోపనిషత్తు

ఉ॥ (1) "ఆత్మావా ఇదిమేక ఏవాగ్ర ఆసీత్ । నాన్యత్కిఞ్చనమిషత్" (1-1-1)

తా॥ ఈ ప్రపంచం సృష్టికి పూర్వము పరమాత్మ అద్వితీయుడై అనగా ఒక్కడై రెండవది లేనివాడై, సర్వజ్ఞుడై, సర్వ శక్తి గలవాడై, క్షుత్పిపాసాది సకల సంసార ధర్మములు లేనివాడై, నిత్యుడై, పరిశుద్ధుడై, బుద్ధుడై, ముక్తుడై, జన్మము లేని వాడై, వార్ధక్యము లేనివాడై, మరణము లేనివాడై, మృతి లేనివాడై, కేవలం ఆత్మమాత్రుడై యుండెను.

(2) "సర్వేషాం భూతానా మంతరః పురుషః"

(3) ఏకం సా ద్విప్రా బహుధా వదన్తి"

తా॥ ఒక్క పరమాత్మనే విద్వాంసులు అనేకంగా చెప్పతారు.

"ఏకం సన్తం బహుధా కల్పయంతి" ॥
"ఏకోవిమమే త్రిభిరిత్పదేభిః ॥
"ఏకోదాధార భువనాని విశ్వా" ॥
"ఏకమేవాగ్ని బహుదా సమిద్ధః ॥ (ఇతి ఋగ్వేదే)
"సదేవ సోమ్యే దమగ్ర ఆసీ దేకమేవా ద్వితీయమ్" (ఛాం.ఉ.)

3) సకలతత్త్వ బోధకుడు - దైవత్వం

"సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" అనంతమైన జ్ఞానమే బ్రహ్మము. అదే సత్యము, అదే నిత్యము. జ్ఞాన విజ్ఞానములు సర్వము అతని సొత్తే. ఇట్టి దైవత్వము నుండి శబ్ద స్వరూపమైన ఆకాశము ఉదయించింది. ఆకాశము నుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలము, జలమునుండి పృథివి ఆవిర్భవించినవి. పృథివినుండి ఓషధులు, ఓషధులనుండి అన్నము, అన్నమునుండి పురుషుడు ఉద్భవించారు. ఏతా వాతా బ్రహ్మ పురుషుల సంబంధము అవిఛ్ఛి న్నము. పురుషుడు అన్నస్వరూపుడు. అన్నమయ శరీరమునుండి సూక్ష్మాతి సూక్ష్మములైన ప్రాణమయ. మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ జీవితములు ఆవిర్భవిస్తూ వచ్చినవి" (స్వామి).

4) జ్ఞాన స్వరూపుడు - తైత్తిరేయోపనిషత్తు - ఆనం. (1-2-1)

ఉ॥ బ్రహ్మ విదాప్నోతి పరం । తదేషాభ్యుక్తా । సత్యం జ్ఞానమనంతం
బ్రహ్మ, యో వేదే నిహితం గుహాయాం । పరమేశ్యోమవ సో
స్నుతే । సర్వాన్కామానధ్యః । బ్రహ్మణా విపశ్చితేతి । తస్మాద్వా
ఏతస్మాదాత్మ న ఆకాశ సంభూతః । ఆకాశాద్వాయుః వాయో దగ్నిః ।
అగ్నేరాపః । ఆధ్భ్యః పృథివి । పృథివ్యా ఓషధః ॥ ఓషధీభ్యోన&ం ।
అన్నా త్పురుసః సవా ఏష పురుషో అన్నరసమయః ॥

తా॥ బ్రహ్మమును తెలిసినవాడు మోక్షమును పొందుచున్నాడు, బ్రహ్మము సత్యమనియు, జ్ఞానమనియు, అనంత మనియు చెప్పబడును. ఎవరు బుద్ధి గుహయందు గల శ్రేష్టమైన హృదయాకాశమునందు ఉన్నట్టి ఆత్మను ఎరుం గునో, వాడు సకల మనోరథములన బ్రహ్మ విదాత్మ స్వరూపంతో ఒక్క పర్యాయమే అనుభవించుచున్నాడు. ఆ ఈ బ్రహ్మమువల్ల నుండి ఆకాశము పుట్టెను. ఆకాశము నుండి వాయువు, ఓషధుల నుండి అన్నము, అన్నము నుండి పురు షుడు పుట్టినారు. ఆ పురుషుడు అన్నరసమయుడు అనగా అన్నరస వికారము గలవాడు. దానినుండి ప్రాణమయము, దానినుండి మనోమయము, దానినుండి విజ్ఞాన మయము, దానినుండి ఆనందమయము, శరీరములు లేక కోశములు వెలువడినవి.

అహం బ్రహ్మస్మి = నేనే బ్రహ్మమై యున్నాను.
తత్త్వమసి = అది (ఆ పరమేశ్వరుడు) నీవైయున్నావు.
అయమాత్మ బ్రహ్మ = ఆ ఈ జీవుడే బ్రహ్మము.
ప్రజ్ఞానం బ్రహ్మ = ప్రజ్ఞాన స్వరూపుడైన జీవుడే బ్రహ్మము.
ఏతా వాతా బ్రహ్మ పురుషుల సంబంధము అవిఛ్ఛిన్నము, విడదీయరానిది.

5) ప్రేమ స్వరూపుడు - సాయిపరమేశ్వరుడు

"నేను భగవంతుడను. మానవ రూపములో వచ్చినాను. నేను మానవుల మధ్య తిరుగుతున్నాను. నా మాటలు వింటారని, నా సమీపమునకు వస్తారని, ప్రేమిస్తారని, ఆజ్ఞ పాలిస్తారని నేను మనవ భాషలోనే మాట్లాడాలి. మానవు డిలా ప్రవర్తించాలి. అట్లా ఉండకపోతే నన్ను నమ్మరు. తోసివేస్తారు. లేక భయపడి దగ్గరకు రారు. ప్రేమాస్పదుడను. అందుకే ప్రేమ బోధిస్తాను. నన్ను ఎవ్వరు తెలుసుకోలేరు. ఈ ప్రపంచాన్ని సృష్టించాను. పర్వతాలు వచ్చాయి. నదులు ప్రవహిస్తున్నాయి. భూమి ఆకాశములు అప్పడే వచ్చాయి. సముద్రాలు, సూర్యుడు, చంద్రుడు, అడవులు, ఎడారులు ఏర్ప డ్డాయి. ఇవన్నీ కూడా నన్ను జ్ఞాపకం చేయడానికే. అప్పడు ప్రాణికోటి అంతా వచ్చింది. మానవులు, పక్షులు, జంతువులు మొదటి స్థానము మనుష్యులకే ఇచ్చాను నన్ను గూర్చిన జ్ఞానము మొట్టమొదటిగా మానవుని హృదయంలో వుంచాను. నా ప్రేమ కించితులోనే మీరంతా జీవిస్తున్నారు. (స్వామి)

ఒకే చెట్టునుండి ఆకులు, హిమాలయం నుంచి సృష్టించారు. అందులో కొన్ని తీపి, కొన్ని చేదు వున్నాయి. గుండె జబ్బయున్న శ్రీ రాయిని అంత్యదశలో స్వామి రక్షించారు. రాయి పుట్టపర్తి వచ్చినపుడు, ఎట్లా వున్నావని అడిగి, ఉంగ రము ప్రదానము చేశారు స్వామి. "ఒక వ్యాకరణ పండితుని శ్రీ శంకరులు తమ భజగోవింద శ్లోకములతో ఉద్ధరించా డు" అన్నారు.

6) సర్వజన ప్రియుడు -

"స్వామితో నా మొదటి సమావేశము (జాన్ హిస్లాపు)

నేను సమావేశం గదిలో ఇతర భక్తులతో కూర్చున్నాను. ప్రతివారి దృష్టి స్వామి మీదనే యున్నది. స్వామి కళ్ళు మెరుస్తున్నాయి. సింహాసనం మీద కూర్చున్నారు. సన్నగా, పొట్టిగా, నాజూకుగా యుంటారు. నేను 47 సం॥లు సత్యాన్వేషణ చేశాను. ఈ రోజుతో అది పూర్తి అయింది. అనిబిసెంటు, జి.కృష్ణమూర్తిలను, బర్మాలో యుబాకినల్ అను బౌద్ధమత గురువును, మహేష్ యోగి మొదలగు పెద్దలను చూచాను. వారందరూ గొప్ప గురువులే. వీరంతా జ్ఞాన మార్గాన నడుస్తున్నారు. 1968లో స్వామి వద్దకు వచ్చాను. స్వామి నన్ను "భక్తుడు" అన్నారు. జ్ఞానిని కాదన్నారు. నాకు ఆశ్చర్యమేసింది. ఇంతవరకు నేను జ్ఞానినే అని అనుకుంటున్నాను.

7) స్తుతి ప్రియుడు - దివ్య భజన - సాయి విఠలుడు

భజో భజో విఠలా । పాండురంగ విఠలా
పండరినాథ పాండురంగ భజో మన విఠలా ॥భ॥
పర్తీశ్వరా । సాయినాథ విఠలా
పరమేశ్వరా । సత్యసాయి విఠలా
రఘుమాయి విఠలా రంగశాయి విఠలా ॥భ॥

దివ్యజ్ఞాన యోగము (Cont.) : తత్త్వజ్ఞాన సాధనములు 20 చెప్పబడుచున్నవి. (1) అమానిత్వము (2) స్వధర్మమును ప్రకటింపకుండుట (3) పరులను పీడింపకుండుట (4) క్షమ (5) సరళత (6) గురు శుశ్రూష (7) బాహ్యాభ్యంతర శౌచము (8) మోక్ష మార్గమున ఏకనిష్ఠ (9) ఆత్మ నిగ్రహము (10) భోగ్యములగు ఇంద్రియ విషయముల విరక్తి (11) అభిమాన రాహిత్యం (12) జన్మ, జరా వ్యాధులనెడి దుఃఖముల నుండు దోషము మాటిమాటికి చూచుచుండుట (13) పుత్ర దారా గృహాదుల ఆసక్తి మమత్వములు లేకుండుట (14) శుభా శుభ ప్రాప్తుల తొణకకుండుట (15) భగవంతుని యందు భక్తి (16) సర్వాత్మ దృష్టితో ఐకాంతిక భక్తిని కల్గి యుండుట (17) చిత్త ప్రాసాదాకరములగు ప్రదేశముల నివశించుట (18) ప్రాకృత జన సంపర్గ త్యాగము (19) ఆత్మజ్ఞాన నిష్ఠ (20) మోక్షమున సర్వోత్కృష్ట బుద్ధి - ఇదంతయు జ్ఞానమని చెప్పబడుచున్నది. దీని విపరీతములగు మానిత్వదంభాదులు, అజ్ఞానము జ్ఞాన ప్రతిబంధకములగుట వలన ఎప్పడు వదలి పెట్టవలసినవే.

ఇందు శౌచము రెండు విధములని చెప్పబడును.

"శౌచం చ ద్వివిదం, ప్రోక్తం బాహ్యాభ్యంతరం తథా ।
మృజ్జలాభ్యాం స్మృతం బాహ్యం భావశుద్ధి స్తథాంతరమ్ ॥

8) వేదాంతవేద్యుడు - ఉపనిషత్తులలో బ్రహ్మము పరమైన వాక్యములు

1) సర్వం హేతద్బ్రహ్మ ॥
2) అయమాత్మా బ్రహ్మ ॥
3) సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ ॥
4) ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ ॥
5) తదేతద్బ్రహ్మ పూర్వ మనపర మనంతర మబాహ్య ॥
6) అయం ఆత్మా బ్రహ్మ సర్వానుభూః ॥
7) విజ్ఞాన మానందం బ్రహ్మ ॥
8) అజరో మరో మృతో బ్రహ్మ ।
9) సర్వభూతస్తమేకం నారాయణం కారణ పురుష మకారణం పరబ్రహ్మోమ్ ॥
10) స్వయంప్రకాశ స్వయంబ్రహ్మ ॥
11) తదేతదద్వయం స్వప్రకాశ మహానంద మాత్మైపై తదభయ మమృత మే తద్బ్రహ్మ॥
12) స దేవ పురస్తా త్సిద్ధం బ్రహ్మ ॥
13) ఆకాశ వత్సూక్ష్మం కేవల సత్తామాత్ర స్వభావ పరబ్రహ్మ ॥

14) ద్వితీయ మఖిలోపాధి వినిర్ముక్తం తత్సకల శక్త్యుపబృహంత మనాద్యంతం నిత్యం, శివం శాంతం నిర్గుణ మిత్యాది వాచ్య మనిర్వాచ్యం చైతన్యం బ్రహ్మ॥

15) అఖండార్థం పరం నిరంజనమ్ పరబ్రహ్మ ॥

## ఓం తత్సత్